# అస్తమయం

**కథ**

ప్రియమైన జోల్!

సందేహం లేదు. నువ్వీ ఉత్తరం అందుకొని ఆశ్చర్య పడతావు. ఈ లోకంలో జీవించే హక్కును రద్దు చేస్తూ నాకు మరణ శిక్ష పడింది.

అయినా సరే, నీ సౌందర్య లోకానికి వీడుకోలు చెప్పకుండా నిను వీడిపోలేను. నా సహచరులు కొందరిలాగే నా కదలికలు కూడా దయనీయంగా వున్నాయని నాకు తెలుసు. రెండు మూడు వారాల క్రితం సజన్, జింబ గొప్ప విజయాలను సాధించారు. ఈ ఉత్తరం రాయటమనేది నాకు ఓ ఉత్సవం లాంటిది. చివరి ప్రేమ సందేశమిది.


రేపు ఉదయంతో ముగిసిపోనున్న నా పాత్రకు ఇదొక గొప్ప గుణాత్మకమైన చర్య. తద్వారా అమితోత్సాహాన్ని నా సొంతం చేసుకుంటున్నాను. మన యవ్వనంలో కలిసి పంచుకున్న మధురక్షణాలను నా హృదయంలో నిక్షేపించుకున్నాను. అప్పుడీ ప్రపంచం కొత్తగా కనిపించేది. బంగారు సరస్సులో చేపలు స్వేచ్ఛగా సంచరించేవి. నా యీ చిన్న జీవితంలో ఎన్నో తుఫానుల తాకిడి నుండి రక్షించిన షెల్టర్ మన ప్రేమ.

**నైజీరియా కథ**

**ఆంగ్లమూలం: కెన్ సారోవివా**

**తెలుగు అనువాదం: డా॥ దిలావర్**

నేను పూర్తిగా ఒంటరితనంతో ఉన్నప్పుడల్లా, బాధలతో నా హృదయం ఛిద్రమైనప్పుడల్లా నేను మన ప్రేమవైపు మళ్ళేవాడ్ని. మన ప్రేమ నాకెంతో బలాన్ని చేకూర్చేది. మన ప్రేమ పరిణతి చెందకపోయినా నేనీ ఉత్తరం రాయటం నీకు ఆశ్చర్యంగానే వుండొచ్చు. ఈ పది సంవత్సరాల్లో నువ్వెప్పుడూ నన్ను చూడలేదు. దాదాపుగా నువ్వు నన్ను మరిచిపోయి వుండొచ్చు. నేనింకా నిన్ను గుర్తు చేసుకుంటూనే వున్నాను. రేపటి ఉదయానికి ముందటి ఈ రాత్రి నిన్నొక చిన్న సహాయం కోరి ఈ ఉత్తరం రాస్తున్నాను. నీకు శ్రమ కలిగించదన్న ఎరుక నాకు సంతోషం కలిగిస్తున్నది. వేల ప్రేక్షకులు రేపొద్దున వీక్షించబోయే సంఘటన ఆహ్వానింపదగిందే.



ఈ ఉత్తరం నీకు తప్పకుండా అందుతుందని నాకు తెలుసు. ఎంచేతంటే ఈ ఉత్తరాన్ని నీకు చేరవేసేందుకు జైలుగార్డు పెద్ద మొత్తంలో లంచం తీసుకున్నాడు. రేపు ఫైరింగ్‌స్క్వాడ్ ముందు అతడు కూడా వుంటాడు. చాలా మంది యితరులలాగే అతడూ మీ నరకలోకంలో జీవించటం, స్వేచ్ఛగా తన పాత్ర నిర్వహించటం- అనే మరణశిక్షను అనుభవిస్తున్నవాడు. అతడు కొద్దిపాటి జీతంతో, నైపుణ్యం లేని వృత్తిలో లంచాలు తీసుకుంటూ, అవగాహన లేని జీవితంతో జ్వలించిపోవటం నేను గమనిస్తున్నాను. అతని అజ్ఞానానికి, స్వయంతృప్తికి నేను జాలిపడుతున్నాను. రేపు ఉదయం జేబులో ఈ ఉత్తరాన్ని, లంచాన్నీ పెట్టుకొని నన్నూ, సజన్నూ, జింబాను బయటికి పిలుస్తాడు.

మేం బయటికి వచ్చి, మృత్యువు వైపు అడుగులు వేస్తూ, హైకోర్టు జడ్జి లాంటి ఇతర దొంగల్ని చూసినవ్వినట్టే అతని అనైతిక అనాకారితనాన్ని చేసి, అతని స్వచ్ఛమైన మూర్ఖత్వాన్ని చూసి నవ్వుకుంటాం.

జడ్జి గురించి నువ్వు పేపర్లో చూసే వుంటావు. లంచగొండి గార్డుకు కృతజ్ఞతలు చెప్పాలి. ఆ విషయం రిపోర్టు చేయబడిన పేపర్ని మాకు అందించాడు. జాతి అస్థిరంగా వున్న సందర్భంలో, ప్రజలముందు చట్టాన్ని అమలు చేయటంలో అవకతవకలు ప్రదర్శించి, జీవించే హక్కును కాలరాసే శాడిజం అనుచితం కాదా? చాలామంది కొన్ని ప్రశ్నలు వేయవచ్చు. అవగాహన లేని చౌకబారు టీ.వి. ప్రోగ్రాములు చూస్తూ, వాళ్ళలోని శూన్యాన్ని భర్తీ చేసుకోవడానికి దిగుమతి చేసుకున్న అంతులేని విదేశీ బీరు సీసాలను ఖాళీచేస్తూ సురక్షితమైన, సౌకర్యకరమైన తమ ఇండ్లలోవుండి అడుగుతున్నారు. యూరోపు, అమెరికా తిరస్కారాలను భరిస్తూ, వాళ్ల ఆత్మసాక్షిని బీరు సీసాలతో సంతృప్తి పరుస్తూ, సమాధానాలను ఆహారంతోపాటు కడుపులోకి దిగమింగుతూ వాటిని మరచిపోతున్నారు.

అయినప్పటికీ హైకోర్టు జడ్జి దాన్నెప్పుడూ మరచిపోలేదు. తన శేష జీవితమంతా జ్ఞాపకముంచుకుంటాడు. ఆనాటి ఉదయం చాలా సమీ పం నుండి అతడ్ని గమనించాను. అతని ముఖంలో రిజిస్టరయిన షాక్‌నూ, అవిశ్వాసాన్నీ నేను వర్ణించలేను. కంగారులో అతని కళ్ళజోడు టేబులు మీద పడింది. తిరిగి వాటిని తీసుకోవటం అతనికి చాలా కష్టమైంది. బలమైన వాదనకు వ్యతిరేకంగా మరణశిక్ష విధించడం అతని అనుభవంలో అదే మొదటిసారి కావచ్చు. ఏమాత్రం ఆలస్యం చెయ్యకుండా కాల్చి చంపాల్సిందిగా తీర్పు చెప్పవలసి రావటంతో తప్పు చేస్తున్నానన్న భావన అతనిలో ప్రవేశించింది.

జైలు కస్టడీలో, రిమాండ్‌లో వున్న రోజుల్లో ప్రాసిక్యూటర్ పకడ్బందీగా కేసు తయారు చేసినప్పుడు నేనూ, సజన్, జింబా చాలాజాగ్రత్తగా ఆలోచించాం. సుదీర్ఘ విచారణకు మేం అంగీకరించలేదు. మాకు వేరే శిక్షలు వేస్తారనికూడా మేం అనుకోలేదు. నవ్వు తెప్పించే కఫన్‌లాంటి నల్లగౌన్లలో, జోకర్లలా చుట్టూచేరి, పసలేని వాదనలతో, విలువ లేని బల్ల చరుపులతో ఉత్సాహంగా వాదించటానికి లాయర్లకు మేం అవకాశమివ్వలేదు.


"మాకు మరణశిక్ష విధించండి. ఏ మాత్రం ఆలస్యం చెయ్యకుండా మమ్మల్ని ఫైరింగ్ స్క్వాడ్ దగ్గరికి పంపించండి" అని ముక్తకంఠంతో అరిచాం. షాక్ నుండి తేరుకున్న జడ్జి, కోర్టును డిస్టర్బ్ చెయ్యకుండా మమ్మల్ని బయటికి తీసుకెళ్ళాల్సిందిగా ఆదేశించాడు.

మా విజ్ఞాపన మారుతుందేమోనని చూశాడు. కాని మేం మారలేదు. తెల్లవారు మమ్మల్ని మళ్ళీ కోర్టుకు తీసుకొచ్చారు. మళ్ళీ మేం అదే చెప్పాం. 'మేం దోపిడి చేశాం. కొంతమందిని చంపాం' అని చెప్పాం. 'మేం దోషులం. జడ్జి ఏం చేయాలో అది చేస్తున్నాడు. మీ వృత్తి ఎడల, ఈ దేశం చట్టాల ఎడల, న్యాయం ఎడల నిజాయితీగా వుండండి' అని జడ్జిని కోరుకున్నాం. అందువల్ల మేమేదో గొప్ప విజయం సాధించామని అనుకోవడం లేదు.

మేం నవ్వుతూ కోర్టు బయటికి నడుస్తుంటే మా గార్డులు ఆశ్చర్య పడ్డారు. కోర్టు నివ్వెరపోయింది. మేం మృత్యుశకటం (లారీ) కోసం ఎదురు చూస్తున్నప్పుడు 'కరడు గట్టిన నేరస్థులు, బందిపోట్లు' అని అనుకోవటం విన్నాం.

అవును! మేం బందిపోట్లమే. ఒప్పుకుంటా. ఎందుకలా చేశావని నువ్వడగొచ్చు. దానికి సమాధానంగా ఒక కథ చెబుతా-

కొన్ని సంవత్సరాల క్రితం మేం ప్రయాణిస్తున్న ఓడ హామ్‌బర్గ్ చేరుకున్నప్పుడు సెయింట్ పౌలిలో నవ యవ్వనవతి, అందమైన ఒక వేశ్యను కలిశాను. ఈ కథను చాలాసార్లు నా స్నేహితులకు కూడా చెప్పాను.



ఇక్కడెందుకున్నావని ఆ వేశ్యను ప్రశ్నించాను.

"డబ్బు సంపాదించేందుకు తన స్నేహితురాండ్రు కొందరు ఆఫీసుల్లో సెక్రటరీలుగా పనిచేస్తున్నారు. కొందరు నర్సులుగా పని చేస్తున్నారు. అందుకోసమే నేను వేశ్యావృత్తిని ఎన్నుకున్నాను" అని బదులు చెప్పింది.

ఆమె నిజాయితీ నన్ను కుదిపివేసింది. నన్ను ఆలోచింప జేసింది. నేను ఈ వాణిజ్య నౌకలో పనిచేసే వృత్తిని ఎందుకు ఎన్నుకున్నాను? స్కూలు విడిచిపెట్టగానే ఎదురైన మొదటి ఉద్యోగం ఇదేననా? కను విప్పు కలిగించిన వేశ్యకు కృతజ్ఞతలు చెప్పుకుంటూ తక్షణం ఓడలోంచి దూకి వెళ్ళిపోయాను. రక్షణ మంత్రిత్వ శాఖలో క్లర్కుగా చేరాను.

అక్కడ ముఖాముఖిగా, జాతీయ సంపదను పబ్లిగ్గా లూటీ చేయటం గమనించాను. అక్కడి విధానాలు నన్నెంతగా వుద్రేకపరచాయో వర్ణించలేను. ఆ పనిలో ప్రతి ఒక్కడూ 'బిజీ'గా వున్నాడు. ఎదురు చెప్పేవారేలేరు. ఆ విష యాన్ని నేనెవరితోనైనా చెబితే- నువ్వు వారిని వారించలేనప్పుడు వారితో చెయ్యి కలుపు అనే వారు. నేనెవరితోనూ కలవవలసిన అవసరం లేదు. వాళ్ళను నిలువరించాలి. పోరాటం ప్రారంభించాను. అనతి కాలంలోనే వారు నాపై స్వారీ చేయగలిగారు. నన్ను డిస్మిస్ చేశారు. నా యిష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా వాళ్ళతో కలవటం కన్నా వేరే మార్గం లేదు. నేను ఏదో ఒక మార్గం ఎన్నుకోవ లసి వుంది. నేనొక సాయుధ బందిపోటునయ్యాను.

అదే నా మార్గం. నా సమాధం. అందుకు నేనేమీ విచా రించటం లేదు.

అది ప్రమాదకరమైనదని నాకు తెలియదా? కొంతమంది అమ్మాయిలు సెక్రటరీలు. కొందరు వేశ్యావృత్తిని ఎన్ను కున్నారు. కొందరు యువకు లు సైనికులు, కొందరు పోలీ సులు, కొందరు డాక్టర్లు, లాయర్లు. నేనొక బందిపోటు ను కావటానికే యిష్టపడ్డాను. ప్రతీ వృత్తీ ఆయా పరిధుల్లో ప్రమాదాల్ని కలిగివుంది.

> జాతి అస్థిరంగా వున్న సందర్భంలో, ప్రజల ముందు చట్టాన్ని అమలు చేయటంలో అవకతవకలు ప్రదర్శించి, జీవించే హక్కును కాలరాసే శాడిజం అనుచితం కాదా? చాలామంది కొన్ని ప్రశ్నలు వేయవచ్చు. అవగాహన లేని చౌకబారు టీ.వి. ప్రోగ్రాములు చూస్తూ, వాళ్ళలోని శూన్యాన్ని భర్తీ చేసుకోవడానికి దిగుమతి చేసుకున్న అంతులేని విదేశీ బీరు సీసాలను ఖాళీ చేస్తూ సురక్షితమైన, సౌకర్యకరమైన తమ ఇండ్లలోవుండి అడుగుతున్నారు.

టాక్సీ డ్రైవర్ రోడ్డు ప్రమాదంలో మరణించవచ్చు. ఒక వ్యాపారస్థుడు విమాన ప్రమాదంలో మరణించవచ్చు. నేనీ వృత్తిని బహుశా చాలా నాటకీయంగా ఎన్నుకొని వుండొచ్చు. తాగుడుకు బానిసై, తిరస్కృత జీవి తాన్ని గడుపుతూ మరణించే వాడికన్నా నా మార్గం చాలా మంచిది, శోభాయమానమైంది. కానీ దోపిడి సమాజ వ్యతిరేకమైనదని, చట్ట వ్యతి రేకమైనదనీ నువ్వనొచ్చు. నేను మంచిదని సాక్ష్యాధారాలతో రుజువు చెయ్యటం లేదు. కానీ చాలా మంది స్త్రీ పురుషులు అన్ని రంగాల్లోనూ చట్టాలను అతిక్రమిస్తూనే వున్నారు. ఆలోచించు.

19వ సెప్టెంబరు 'ది గార్డియన్' పేపరు చూడు. దాంట్లో జడ్జికి మేం వినిపించిన వాదన రిపోర్టు చేయబడింది. దాంట్లో ఒక ప్రభుత్వ అధికారి ఏడు మిలియన్ల నైరా'లపై బిలుకు మొత్తాన్ని స్వాహా చేశాడన్న వార్తను నువ్వు చూడగలవు. ఏడు మిలియన్లు! అతడు చట్ట వ్యతిరేకి కాదా?

ఇలా ఎంతమంది వున్నారో నీకు తెలుసా? ఒకవేళ నా ప్రవర్తన సామా జిక వ్యతిరేకమైనదైతే నేను చాలా మంచి 'కంపనీ' కలిగి వున్నానని చెప్పొచ్చు. ఆ 'కంపనీ' లో వివిధ దేశాల ప్రెసిడెంట్లు, బహుళ జాతి కంపెనీల, చిన్నా, పెద్ద ప్రభుత్వ అధికార్లు, స్త్రీలు, పురుషులూ వున్నారు. తేడా వున్నది ఒక్క విషయంలోనే. నేను మూల్యం చెల్లించడానికి సిద్ధంగా వున్నాను. వాళ్ళకా భయం లేదు.

నువ్వు నన్ను అర్థం చేసుకోవాలనో, సానుభూతి చూపించాలనో చెప్పటం లేదు. ఆ అవసరం ఇప్పుడు గానీ, ఇకముందుగానీ నాకు లేదు.

వాస్తవం నీకు చెబుతున్నా. సాయుధ దోపిడి సమా జాన్ని ఒక ప్రత్యేక నిష్ప్రయోజన సమూహంగా మార్చుదాం అని నువ్వడగొచ్చు. నాలా పరిమి తంగా చదువుకున్న ఏ మనిషికైనా ఒక బంది పోటుగా దాంతో ఎలాంటి సంబంధం లేదు. ప్రజలు మారడానికి కాలమే అన్ని నదుపాయాలూ సమ కూరుస్తుంది. సుశిక్షతుల్ని చేస్తుంది. ఎవరి వృత్తికి వారు ఆ విధంగా ఒక ఆకర్షణ తీసుకొస్తారు. వృత్తి నైపుణ్యం చివరకు సామాజిక సంక్షేమానికే దారితీస్తుంది. ఆఫ్రికన్ జాతుల్ని ధ్వంసం చేస్తూ పరుగెత్తుతున్న కాలం, మిడిమిడి జ్ఞానమున్న రాజకీయవేత్తలు చేతుల్లో వుంది. ఇవాళ సుశిక్షితులైన, అనేక వనరు లున్న జనం సాయుధ శక్తిగా అవతరించారు. ఇక చూడు ఆ బాధ్యత ఎంత చక్కగా నిర్వర్తింపబడు తుందో! అది సాధించబడిన తరువాత నా ఆత్మసాక్షి తృప్తిగా నిదురిస్తుంది.

అర్థమయిందా?

నిదుర గురించి చెబుతున్నాను కదా! చూడు సజన్, జింబా ఈ జైలు కటిక నేలమీద జీవితం గురక మీదనే ఆధారపడివున్నట్లు ఎలా గురక పెడుతూ నిద్రిస్తున్నారో! ఈ విధంగా వీళ్ళను చూసిన వారెవరైనా వీళ్ళు రేప్పొద్దున ఫైరింగ్ స్క్వాడ్ చేతుల్లో హతం కానున్నారని నమ్మటం అసాధ్యం. వీళ్ళు మాం చి గుండె ధైర్యం కలవాళ్ళు. చిన్న వాళ్లుగా కనబడుతున్నా గొప్పవాళ్ళు. విచారించవలసింది ఏమంటే వీళ్ళ శక్తియుక్తులన్నీ సమాజానికి ఉపక రించకుండా శాశ్వతంగా అంతరించనున్నాయి. ఏదో ఒక రోజున సజన్ ఆర్మీ జనరల్ కావలసిన వాడు. ఈదీ అమీన్, బొకాసా నమూనాలో మన దేశానికి ప్రెసిడెంట్ కావలసిన వాడు. అభ్యుదయ నిరోధకమైన ఆఫ్రికా లో యూరప్, అమెరికాలు అతనిలో అలీనత్వాన్ని చూడొచ్చు. జింబా ఒక మంచి పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కావలసిన వాడు. ఘనత వహించిన మన జాతీయ సైన్యంలో సజన్ డిస్మిస్‌కు గురైన ఒక సార్జంట్ అని తె లుసా?

జింబా ఒకప్పుడు పోలీస్ కార్పోరల్. మేం కలుసుకున్న ప్పుడు మా శక్తులన్నీ ధార పోసేందుకు ఒకే విధమైన కార ణాలు కలిగివున్నవాళ్ళం. ఒక గొప్ప 'టీం'గా రూపు దిద్దుకు న్నాం. ఇప్పుడు మేం యీ విధంగా గరిష్ఠ సంఖ్యలో పహరా కాస్తున్న సెక్యూరిటీల మధ్య నున్న జైలులో 'డెత్ సెల్'లో పడివున్నాం. వణికించే చలిలో దుర్వాసన నిండిన కఠినమైన నేల మీద వీళ్ళు జీవితపు చివరి ఘడియల్లో ఆఖరు గురక తీస్తున్నారు. నిండా పూరితమైన వీళ్ళ జీవితం ఈ విధంగా బహిష్కరింపబడుతున్నది. కఠినమైన వీళ్ళ యీ జీవన శైలిని చరిత్రే రూపొందించింది. వేరే సమయంలో వేరే దేశంలోనైతే వీళ్ళు సర్ ఫ్రా న్సిస్ డ్రేక్, కోర్ట్స్ లేక సర్ వాల్టర్ రెలీట్‌లుగా కొనియాడబడి వుండేవా ళ్ళు. వీళ్ళు విశాల సామ్రాజ్యాలు నిర్మించి వుండేవాళ్ళు. జాతి గౌరవాన్ని సంపాదించి వుండేవాళ్ళు.

ఇక్కడ మా జీవితాలు ఒక విధ్వంసం! ఒక అంతులేని విషాదం! వీరో చిత జీవనం మా అదృష్టంలో లేదు. తడిసిపోయిన అడవిలో చిత్తడి నేల మీద పాక్కుంటూ జీవించే క్రిమి కీటకాలం మేం. భవిష్యత్తును గానం చేయకుండానే సజన్, జింబా మరణిస్తారు.

మేం ప్రమాణం చేసి చెబుతున్నాం. మాకెవ్వరినీ చంపాలని లేదు. మేం దేనికైతే పట్టుబడ్డామో ఆ 'ఆపరేషన్'లో మేం భాగం కూడా కాదు. పోలీసు సూపరింటెండెంటు బేరమాడినట్టుగా చేసివున్నట్లైతే ఆ 'ఆపరేషన్' సవ్యంగానే జరిగి వుండేది. ఎందుకంటే అతడూ మాతో బాటే వున్నాడు. ప్రతి చిన్న దోపిడీలో పోలీసుల ప్రమేయం వుంది. వాళ్ళకు 'గ్యాంగు'లన్నీ తెలుసు. వాళ్ళతో పొత్తు పెట్టుకోకుంటే మేం విజయం సాధించలేం. సజన్, జింబా, నేనూ కేవలం 'బాస్'లమే. ఆపరేషన్లకు మేం వెళ్ళేవాళ్ళం కాదు.

పనివాళ్ళ వేతనాలు తెస్తున్న వాహనానికి పోలీస్ ఎస్కార్ట్స్‌ను దూరంగా వుంచేందుకు పోలీసు సూపరింటెండెంటుతో ఒప్పందం కుదిరింది. కొన్ని కారణాలవల్ల అతడు అలా చేయలేకపోయాడు. మా కుర్రాళ్ళపై పోలీస్ కాల్పులు జరిపాడు. కుర్రాళ్ళు ఎదురుకాల్పుల్లో పోలీస్‌ను మరి కొంతమంది సెక్యూరిటీ గార్డ్సును చంపేశారు. డబ్బు స్వాధీనం చేసుకున్నారు.

చంపడమనేది పోలీసులతో మేం కుదుర్చుకున్న ఒప్పందానికి విరుద్ధం కదా! మేం నష్టపరిహారం చెల్లించడానికి సిద్ధమయ్యాం. పోలీసులు అంగీకరించలేదు. డబ్బంతా తీసుకున్నారు.


కుర్రాళ్ళను తీసుకెళ్ళుతామని పట్టుబట్టారు. మేం ఒప్పుకో లేదు. కుర్రాళ్ళకు బదులు మేం లొంగిపోయాం. పోలీస్ సూపరింటెండెంటుకు ఏమయిందో తెలియదు. మాకు రక్తం చిందించాలని లేదు. లూటీ చెయ్యాలనీ లేదు. ధనవంతుల నుండి మేం లాక్కున్న సొమ్మంతా గ్యాంగుతో కలసి పంచుకునే వాళ్ళం. కేవలం పొట్టపోసుకోవడానికి సరిపడే డబ్బే మాకు లభించేంది. నేనూ, సజన్, జింబా ధనవంతులం కాదు.

జీవితం ఎడల నిర్లక్ష్యానికీ, అజాగ్రత్తకూ చాలమంది మమ్మల్ని నిందిస్తారు. నిదురించే నా స్నేహితుల గురించి చెబుతున్నాను కదా! మేం మా పనిలోకి ప్రవేశించినప్పుడల్లా ఈ భూమ్మీద యితరులు చేస్తున్న దానికీ మేం చేస్తున్నదానికీ ప్రధానంగా ఏమీ తేడా లేదనిపిస్తుంది. జీవితపు ప్రతి రంగంలోనూ రాజకీయాలు గానీ, వ్యాపారంలోగానీ, వృత్తుల్లోగానీ దోపిడీయే పునాది రేఖ. ఇది అనాదినుండి కొనసాగుతున్న తంతు. మన పూర్వీకులు గ్లాసులు, అద్దాలు, మద్యం, పొగాకు లాంటి చిన్న చిన్న వస్తువులకోసం తమ రక్తసంబంధీకుల్ని బానిసలుగా అమ్ముకునేవాళ్ళు. ఈ రోజుల్లోనూ పద్ధతి అదే. వస్తువులు మాత్రమే కార్లుగా, ట్రాన్సిస్టర్లుగా, రేడియోలుగా, బ్యాంకు అకౌంట్లుగా మారాయి. ఇప్పుడు ఏ ఒక్కటీ మారలేదు. సమీప భవిష్యత్తులో మారబోదు. జోల్! సుదూర భవిష్యత్తులో కూడా నివసించవలసిన మీరు ఎదుర్కోవలసిన సమస్యలు యివి.

నేను సంతోషంతో కేరింతలు వేస్తున్నాను. ఈ రాత్రి బద్ధలై ఉదయం కానున్నదని నాకు తెలుసు. నేను అలంకారికంగా చెప్పటం లేదు. కూచొని రాసు కుంటున్న నా ముందున్న గుడ్డి కొవ్వొత్తి వెలుతురు తప్ప సెల్ లోపల అంతటా చీకటి వ్యాపించి వుంది. సజన్, జింబా ఇంకా గాఢ నిద్రలోనే వున్నారు. జైలు గార్డు కూడా ఆ స్థితిలోనే వున్నాడు. అతడు రాత్రంతా నిద్రపోతూనే వుంటాడు. అంచేత మాకెలాంటి కష్టమూ కలగదు. మేం తలచుకుంటే సునాయాసంగా తప్పించుకోవచ్చు. అంతటి సోమరులు ఈ గార్డులు. కాని అది మాకు అనవసరమనే అనుకుంటాం. రేపు ఉదయం ఏది జరగనున్నదో దాన్ని ఆహ్వానిస్తున్నాం. అది యీ భారమైన పరిస్థితులనుండి, కష్టాలనుండి ఉపశమనం కూడా. ఈ గార్డూ, నువ్వూ జైల్లో బతికివుంటారు. అంతిమ జైలు! దాన్ని మీరు తప్పించుకోలేరు. ఎంచేతంటే మీ చుట్టూ ఇనుపచువ్వలు నాటివున్న సంగతి మీకు తెలియదు. మీ సంతోషం అజ్ఞానం వల్ల కలుగుతున్నది. మీ అజ్ఞానం మిమ్మల్ని జైల్లో పెడుతున్నది- జీవితమనే జైలు!

జోల్! నేను సరిగ్గానే మాట్లాడానా? నా రుద్ధ కంఠంతో నేను నీలోకి ప్రవేశించగలిగానా? ఫైరింగ్ స్క్వాడ్ నన్ను కాల్చనున్నదన్న వాస్తవాన్ని కొట్టిపారేయకు. నా ముందు మృత్యువును స్పష్టంగా చూడగలగడం వల్ల దృశ్యాని కావల వున్నదాన్ని చూడగల శక్తి నాకు వస్తుంది. అయినా వాటిని ఎప్పుడూ నా మనోదృష్టితో చూస్తూనే వున్నాను. వాళ్ళ గురించి నేనెప్పుడూ మాట్లాడలేదు. వాళ్ళతో చర్చించలేదు. నా బరువు దించుకోవడానికే ప్రాధాన్యమిచ్చాను.

ఇంక కొన్ని గంటల్లో మమ్మల్ని బయటికి పిలుస్తారు. బ్లాక్ మారియా అని పిలవబడే విషాదకరమైన లారీలోకి ఇతరులతో కలసి మేమూ పొక్కుంటూ ప్రవేశిస్తాం. ప్రతిదీ ఎంత విషాదకరంగా మమ్మల్ని కలుసుకుంటున్నదో చూస్తున్నావా? బ్లాక్ షీప్, బ్లాక్ మారియా, బ్లాక్‌డెత్, బ్లాక్ లెగ్, కలకత్తా బ్లాక్ హోల్! బ్లాక్ మారియా మమ్మల్ని బీచ్‌కో



స్టేడియంకో తీసుకెళ్ళుతుంది. తప్ప కుండా స్టేడియమే అవుతుంది.

నేను మాత్రం బీచ్‌కే ప్రాధాన్యమిస్తాను. అందువల్ల ఇంకొకసారి మహాసముద్రాన్ని చూడొచ్చు. నేను వాణిజ్య నౌకాదళంలో పని చేస్తున్నప్పటి నుండి సముద్రమంటే నాకు మహాయిష్టం. దాని విశాల వ్యాపకత్వాన్ని, ఒక రూపంలో యిమడనితనాన్ని, దాని శక్తిని, మన అవగాహనకందని దాని లోతునూ నేను ప్రేమిస్తాను. మమ్మల్ని కాల్చివేసన తరువాత శవాలను సముద్రంలో పారేయడానికే నిర్ణయించి వుండొచ్చు. మమ్మల్ని ఏ షార్క్ చేపలో తింటాయి. వాటిని రష్యన్ లేక జపాన్ జాలరులు పట్టుకోవచ్చు. వాటిని ఐసులో పెట్టి, కార్డు ఓబర్డు పెట్టెల్లో ప్యాక్ చేసి ఏ ఇండి యన్ వ్యాపారులకో అమ్ముకోవచ్చు. ఆ తరువాత అవి మంచి లాభాలకు మన ప్రజల దగ్గరికే చేరుకోవచ్చు. ఆ విధంగా మన ప్రజలు మరికొన్ని క్షణాలు అధికంగా బతకడానికి సాయం చేసిన వాళ్ళమవుతాం. కాని వాళ్ళు ఆ విధంగా మాకిష్టమైన పనులు చేయరు. స్టేడియంకే తీసుకెళ్ళుతారని నిశ్చయంగా చెప్పగలను.

ఆ విధంగా పనీ పాటాలేని వారికి ఒక ఉచిత వినోద ప్రదర్శన ఏర్పాటు చేసినట్లవుతుంది. వాళ్ళు తమ కష్టాలు మరచిపోయేట్టు, ఆలోచనా రహితంగా ఉండేట్టు, నవ్వుకునేట్టు, పరవశంతో నృత్యం చేసేట్టు చేస్తారు.

అక్కడ మేం ఇప్పుడు ధరించిన మురికి బట్టలతోనే ఉంటాం. గడచిన నెలనుండీ శుభ్రపరచిన వస్తువేదీ మా దగ్గర లేదు. వాళ్ళు మమ్మల్ని స్తంభాలకు కట్టివేస్తారు. తప్పించుకోవాలనుకున్నాం మేం ఎక్కడికి పారిపోవాలి? కళ్ళకు గంతలుకూడా కట్టుతారని నేను అనుకుంటున్నాను. దానికి ఒప్పుకోమని సజన్, జింబా అంటున్నారు. నేనూ వాళ్ళ వాదనను అంగీకరిస్తాను. నన్ను కాల్చివేసే వారిని, తుపాకి చివరలను, విశాల ఆకాశాన్ని, సూర్యుణ్ణి, పగటి వెలుతురును ధైర్యం నిండిన ముఖంతో చూడాలనుకుంటున్నాను.

మా దేశస్థులు తమ స్వేచ్ఛకోసం, స్వాతంత్ర్యం కోసం మా మరణాన్ని చూసి సంతోషంతో కేకలు వేస్తారు.

స్టేడియం జనంతో కిక్కిరిసిపోతుంది. చాలా మందికి నుంచోడానిక్కూడా స్థలం దొరకదు. వాళ్ళు చెట్లెక్కుతారు. చుట్టుపక్కల యిండ్లలోని బాల్కనీల్లోకి చేరుతారు. ఉచిత ప్రదర్శన తిలకించి వినోదిస్తారు.

ప్రార్థించడానికో, మా చివరి కోరిక ఏమిటో తెలుసుకోవటానికో 'ప్రీస్టు' వస్తాడు. తనకొక సిగరెట్ కావాలని కోరుకుంటాడు సజన్. అతనికది యిస్తారు. బుల్లెట్లు అతని గుండెలో దూరక ముందే ఘాట్టిగా ఒక దమ్ము లాగడాన్ని నేను చూస్తాను. జీవితంలో అన్నిటి కన్నా ఎక్కువగా సిగరెట్ తాగడాన్ని ఎంజాయ్ చేస్తున్నానని చెబుతాడు సజన్. తన జీవితంలో ఏర్పడిన మచ్చకు గుర్తుగా మౌనం పాటిస్తానంటాడు జింబ.

"గోటు హెల్. ఆత్మవంచనా పరుడా! బ్రహ్మచారిగా నటిస్తూ వ్యభిచరించేవాడా?" అంటూ నేను ప్రీస్టుమీద కేకలేస్తాను.

ప్రేక్షకులు వినేంత బిగ్గరగా అరుస్తాను. స్టేడియం అంతా ప్రతిధ్వనించేందుకు, నా దేశమంతా మారుమోగేందుకు అక్కడ ఒక మైక్రోఫోన్ ఉంటుందని ఎలా అనుకుంటాను? అప్పుడు ప్రీస్టును చూసి, అతణ్ణి పంపించినవారిని చూసి అంతా గొల్లున నవ్వుతారు.

మాకోసం ప్రీస్ట్ ప్రార్థిస్తాడు. కాని అతడు మాకోసం కాదు ప్రార్థించవలసింది. వర్తమానంలో జీవిస్తున్న వారికోసం, భవిష్యత్తులో జీవించబోయేవారికోసం, నిత్యం అనారోగ్యంతో బాధపడే

లాంటిది. చావు బతుకులమధ్య జీవన వ్యాపారం! మాకూ, స్టేడియంలో శ్వాసిస్తూ వున్నవారికీ మధ్య మాంసఖండాలకూ పురుగులకూ మధ్య వున్నట్టు ఒక విభజన రేఖ! నిరర్థకమైన, నిత్యమూ భయంకరమైన యీ ప్రపంచం నుండి విముక్తి పొందుతున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. నేను సజన్‌నూ, జింబానూ పోగొట్టుకోవలసి వస్తున్నది. నిజాయితీపరులైన వారిని కాల్చి చంపుతున్నందుకు నాకు సిగ్గుగా వుంది.

ప్రియమైన జోలీ! నేను నిన్ను కూడా కోల్పోవలసి వున్నది. వినోదమే తప్ప ఈ ప్రేక్షకులకు తరువాత చోటు చేసుకునే సంఘటనలతో నిమిత్తంలేదు. ఫుట్‌బాల్ మ్యాచ్ చూసివచ్చినట్టు స్టేడియం బయట గుంపులుగుంపులుగా చేరుతారు. చెట్లమీంచి, బాల్కనీల మీంచి దిగుతారు. శనివారపు సెలవుదినాలలో, ఖాళీ కడుపులతో ఆవురావురుమంటున్న వాళ్ళకోసం చాలినన్ని కట్టుకథలతో వచ్చి వాళ్ళ కడుపులు నింపుతారు. ఎంత దుఃఖంతో కూడుకున్న విషాదం!

మా ప్రాణాలను సునాయాసంగా తీసినవాళ్ళు మా శవాలను కట్ట గట్టి లారీలో వేసి మాకోసం తీసిన బొంద దగ్గరకు తీసుకెళ్ళుతారు. అదొక బొత్తిగా అభిరుచిలేని పని. నేనైతే మిలియన్ డాలర్లిచ్చినా ఆ పని చేయను. నెల చివరిలో యిచ్చే ముష్టి జీతం కోసం కొంతమంది అభాగ్యులు గత్యంతరం లేక చేయవలసి వస్తున్నది. తిరిగి నెల వచ్చేవరకూ ఆ చిన్నమొత్తం వాళ్ళకు గానీ, వాళ్ళ కుటుంబసభ్యులకు గాని ఏమాత్రం సరిపోదు. శరీరాన్నీ, ఆత్మనూ కలిపి వుంచాలంటే ఆ జీతానికి అదనంగా లంచం జతచేయనిదే గడవదు. వాళ్ళపైన కోపానికి బదులు సానుభూతే కలుగుతున్నది. మమ్మల్ని కాల్చి చంపిన వార్తను న్యూస్ పేపర్లు విశ్వాసపాత్రంగా రిపోర్టు చేస్తాయి. స్థలముంటే మా ఫోటోగ్రాఫులతో అందంగా అలంకరిస్తాయి. చాలా రోజుల క్రితం న్యూస్ పేపర్‌లో వచ్చిన ఒక వార్త నాకు జ్ఞాపకమొస్తున్నది. చాన్నాళ్ళు తనకు విశ్వాసపాత్రంగా వున్న తన చేతికర్రను తన శవంతోపాటే సమాధిలో పెట్టవలసిందని ఒకడు ప్రీస్ట్‌ను చివరికోరిక కోరాడట. అతడు మృత్యువు ఒడిలో వున్నప్పటి ఫోటో ప్రచురించారు. స్వర్గానికి తనతోపాటే తన చేతికర్రను తీసుకుపోయాడు. నిజమైన స్నేహమది.

సరే జోలీ! నువ్వెప్పుడైనా అలాంటిదే నా ఫోటోను చూస్తే దాని 'కటింగ్'తీసి వుంచు. ఒక శిల్పికి దాన్నిచ్చి ఫోటోలో కనిపిస్తున్నట్టుగా నా శిలావిగ్రహాన్ని తయారుచెయ్యమని చెప్పు. అవిశ్రాంతంగా అలజడిగావున్న నా రూపం చెక్కడం కష్టం. బ్యాంకులో నా పేర కొద్ది మొత్తం డబ్బున్నది. దాన్ని నీకివ్వ వలసిందిగా బ్యాంకు వారిని కోరాను. దాంతో విగ్రహం తయారు చేయించు.

జోలీ! సమయం మించిపోతున్నది. సజన్, జింబా యిప్పుడు మేల్కొని వున్నారు. రాత్రంతా నేను నిద్రపోలేదని తెలిసి ఆశ్చర్యపడుతున్నారు. ఈ భూమ్మీద ఆఖరు రాత్రిని సుఖనిద్రతో గడపాల్సిందని సజన్ అంటున్నాడు. 'ఇప్పుడు నిద్ర పోకపోతే ఏం... ఇంకొన్ని గంటల్లో శాశ్వతంగా నిద్రపోతాను కదా' అన్నాను నేను. 'నిజానికి యిది మనం బాగా మేల్కొని ఉండవలసిన రాత్రి' అని కూడా వాదించాను. సజన్ నా వాదనను మెచ్చుకోలేదు. జింబాకూడా. వాళ్ళు ఆవులించి, ఒళ్ళు విరుచుకొని, కళ్ళు నులుముకుంటూ లేచి నుంచున్నారు. కొంచెం సేపటికి నా చుట్టూ కూచొని నేనేం రాశానో చదవమని కోరారు. ఆ పని నేను చేయలేదు. ఇదొక ప్రేమలేఖ అని చెప్పాను. "ప్రేమలేఖా?" వాళ్ళు పెద్దగా నవ్వారు? మృత్యుముఖంలో వుండి ప్రేమలేఖా? నేను వ్యామోహితుడ్ని అవుతున్నానని సజన్ అన్నాడు. నేను మృత్యువుకు భయపడుతున్నానని జింబా సందేహం. నేనన్నాను- 'నేను వ్యామోహితుడ్నీ కాను, మృత్యువుకు భయపడటమూ లేదు. ఈ ప్రత్యేక రాత్రిలో నేను ఎలా 'ఫీల్' అవుతున్నానో నా బాల్య స్నేహితురాలికి చెబుతున్నానంతే. ఆమెకు ఒక సంక్షిప్త సందేశం పంపుతున్నాను. నాకో గర్ల్‌ఫ్రెండ్ వుందన్న సంగతి వాళ్ళతో చెప్పనే లేదని సజన్ అంటున్నాడు. ఈ సంఘటన ముందు ఆమె అంత ముఖ్యం కాదని సమాధానమిచ్చాను. ఆమెను ఈ పదేండ్లలో ఒక్కసారైనా చూడలేదని చెప్పాను. కోర్టు లోపలా బయటా ఏం చేసిందీ, ఎందుకు చేసిందీ ఇతరులకు తెలియజేయడానికి, కొంచెం సేపటికి జీవితాలు ముగిసిపోనుండగా ఈ ప్రత్యేకమైన రాత్రి ఆమెకు తప్పకుండా రాయాలని 'ఫీల్' అయ్యాను.

> చంపడమనేది పోలీసులతో మేం కుదుర్చుకున్న ఒప్పందానికి విరుద్ధం కదా! మేం నష్టపరిహారం చెల్లించడానికి సిద్ధమయ్యాం. పోలీసులు అంగీకరించలేదు. డబ్బంతా తీసుకున్నారు. కుర్రాళ్ళను తీసుకెళ్ళుతామని పట్టుబట్టారు. మేం ఒప్పుకోలేదు. కుర్రాళ్ళకు బదులు మేం లొంగిపోయాం. పోలీస్ సూపరింటెండెంటుకు ఏమయిందో తెలియదు.

సజన్ నాతో పూర్తిగా ఏకీభవించాడు. తను కూడా తన ఆలోచనలను రాయాలని అనుకున్నాడు. 'కాగితముంటే యివ్వమని' నన్నడిగాడు. లేదన్నాను. సమయం అయిపోతున్నది. కొద్ది సేపట్లో తెల్లవారుతుంది. నేనింకా ఉత్తరం పూర్తి చెయ్యలేదు. కొన్ని నిమిషాలు నన్ను ఒంటరిగా విడిచిపెడితే బాగుండును. ఈ వుత్తరం పూర్తి చెయ్యాలని మనసు ఆరాటపడుతున్నది. జైలు గార్డు నిద్రనుండి మేల్కొని, వృత్తి సంబంధమైన కాఠిన్యాన్ని దాల్చకముందే ఈ వుత్తరాన్ని కవర్‌లో పెట్టి త్వరగా పంపించాలి.

సజన్, జింబాలు చాల మంచివాళ్ళు.

"మీ గర్ల్‌ఫ్రెండ్‌ను పిల్లలు కనొద్దని చెప్పు. ఎంచేతంటే కఠినమైన తన ప్రపంచంలోకి కొత్త ప్రాణుల్ని తీసుకురావడం అర్థ రహితం" అంటున్నాడు సజన్.

"ఈ అజ్ఞాతమిత్రుడ్ని గౌరవించాలని వుంటే, నాకోసం రెండు కన్నీటి బొట్లు రాల్చవలసిందని మీ గర్ల్‌ఫ్రెండ్‌తో చెప్పు" అంటున్నాడు జింబ.

వాళ్ళిద్దరూ ముసిముసిగా నవ్వుకుంటూ నేనీ వుత్తరం పూర్తి చేయడానికి వీలుగా నన్ను ఒంటరిగా విడిచి సెల్ మూలకు వెళ్ళారు.

ఇప్పుడు నా విగ్రహం గురించి చెబుతున్నాను కదా! నా శవం నీకు లభ్యం కాకపోవచ్చు. నువ్వు నాకోసం ఒక సమాధి నిర్మించు. ఆ సమాధి రాయికి పైభాగాన నా విగ్రహాన్ని పెట్టు. నా వుత్తరంలో రాయాలనుకున్న ముఖ్యమైన విషయం సమాధి రాయి గురించి చెబుతున్నాను.

దానిగురించి నేను చాలా ఆలోచించాను. అమితోత్సాహంతో కేరింతలు కొడుతున్న గుంపు ముందు స్టేడియంలో కాల్చి చంపబడిన ఒక బందిపోటు గురించి ఏం ఆలోచిస్తున్నావు? గుంపులో గోవిందా కానటువంటి ఒక మంచి మనిషి అనుకుంటున్నావా? ఇలాంటి ముగింపుకు తగిన వాడేనని భావిస్తున్నావా? ఒక తీవ్రవాది అనుకుంటున్నావా? ఒక మురికి, కంపుగొట్టు మనిషి అనుకుంటున్నావా? ఒక కరడు గట్టిన హంతకునికి ఈ శిక్ష చాలదు అని భావిస్తున్నావా? వ్యాన్‌ను దోచుకున్నందుకు, గార్డును హతం చేసినందుకు, పట్టపగలు పబ్లిగ్గా ఫైరింగ్‌స్క్వాడ్ కాల్చిచంపిన ఇతడు, ఇప్పటి దొంగలకు- ఇక ముందు కాబోయే దొంగలకు ఒక గుణపాఠం అని అనుకుంటున్నావా? ఇంకో గంటకో రెండు గంటలకో నేను అంతమవుతాను. అందులో విచారించేందుకేమీ లేదు. నాకు మంచి కంపెనీ వుంది. చరిత్రపుటలలో నాకోస్థానం వుంటుంది. హింసాత్మక, హత్యాత్మక, నిర్లక్ష్యాత్మక జీవిత చరిత్ర పుటలలో ఈ ప్రపంచాన్ని వదిలిపోవడానికి నాకు సంతోషంగా వుంది.

కాని సమాధిరాయి లేకుండా మాత్రం కాదు.

చిన్నప్పుడు న్యూస్‌పేపర్లో ఒక వార్త చదివాను. ఒక ఆఫ్రికా నాయకుడు తన వాళ్ళకోసం త్యాగం చేసి మరణించిన ఒకని సమాధివద్ద నుంచొని-

"ఆఫ్రికా తన సూర్యుడ్ని చంపుతుంది" అని కంటనీరు పెట్టుకున్నాడు. ఎంత ఆలోచించినా దాని అర్థమేమిటో నాకు బోధపడలేదు. ఆ పదాల మిస్టరీని కనుక్కోలేకపోయాను. ఇప్పుడీ సమయంలో ఆ పదాలు నన్ను వరదలా ముంచెత్తుతున్నాయి. ఆ నాయకుని నుండి ఆ పదాలను అరువు తెచ్చుకుంటున్నాను. నా సమాధి రాయి మీద ఆ మాటలను చెక్కాలని అనుకుంటున్నాను. 'ఆఫ్రికా తన సూర్యుడ్ని చంపుతుంది!'- ధ్వన్యాత్మకమైన ఒక మంచి సమాధి రాయి! నిశ్చయమైన అర్థం కలది. బౌద్ధికంగా చురుకంటించే శక్తి కలది. అందుకే ఆఫ్రికా చీకటి ఖండమని వర్ణింపబడింది. అవునా?

ప్రియమైన జోలీ! నేను ఉత్తరం పూర్తి చేశాను. ఇప్పుడు నా హృదయం పగటి వెలుతురులా ప్రకాశమానంగా వుంది. అది ఈ చీకటి జైలు సెల్‌గుండా నెమ్మదిగా ప్రసరిస్తున్నది. జైలుగార్డు తాళం తీస్తున్న శబ్దం వినబడుతున్నది. తాళం తీయగానే మమ్మల్ని బయటికి పిలుస్తాడు. మా టైం అయిపోయింది. నా జీవిత సమయం ఇంతటితో అంతమవుతున్నది. నీకు నా ప్రేమను తెలుపుకుంటున్నాను. గుడ్ బై!

ఎప్పటికీ నీ, బన


**తెల్ల మచ్చలు**

మా చికిత్స ప్రారంభించి 20 నం॥లలో తెల్లమచ్చలు ఎరువురంగుగా మారి, వెంటనే నూటికి నూరు శాతం గ్యారంటీగా మచ్చలు సహజ చర్మము రంగుగా మారును. మా మందులు ఒక్కసారి వాడిచూడండి. మీ వయస్సు, వ్యాధి వివరములను వ్రాయండి. 15 రో॥ల మందులను ఉచితంగా ఇవ్వబడును. మీరు ఉత్తరం ద్వారా గాని ఫోన్ ద్వారా పంపండి.

**BALAJI AYURVED (2)**
P.O. Katri Sarai (gaya)
Ph: 06112 289319, 09431025455